



గంజాయి పట్టివేత


వివరాలను వెల్లడిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి-నెల్లూరు : స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారులు కావలిపాలెంలో శనివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టి రూ.63 వేలు విలువ చేసే 6.3 కేజీల గంజాయిని సీజ్ చేసినట్లు సెబ్ పోలీసు అధికారి కిషోర్ తెలిపారు. శనివారం నగరంలోని సెబ్ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెబ్ ఉన్నతాధికారి శ్రీలక్ష్మి ఆదేశాల మేరకు తనిఖీలు చేపట్టగా కావలిపాలెం ప్రాంతానికి చెందిన అరవ రాజమ్మ (62) అనే మహిళ వద్ద 6.3 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఇప్పటికే ఈ మహిళపై 7 సార్లు సెబ్ అధికారులు కేసు నమోదు చేశామన్నారు. ఈ తనిఖీల్లో సెబ్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎ.శ్రీనివాసరావు, సిబ్బంది, జెడి ఇంటలిజెన్స్ బృందం అధికారి నరహరిరావు, , హుస్సేన్‌బాషా, బాలకృష్ణలను సెబ్ ఉన్నతాధికారులు అభినందించారు.

బోగస్ ఓట్లను తొలగించాలి

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి - ఎంఎల్‌సి విటపు బాలసుబ్రహ్మణ్యం డిమాండ్



మాట్లాడుతున్న ఎంఎల్‌సి విటపు బాలసుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి-నెల్లూరు

రాష్ట్రంలో త్వరలో జరిగే తూర్పు, రాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్‌సి, పట్టభద్రులు ఎన్నికలకు సంబంధించి నూతన ఓటర్ల నమోదు ప్రక్రియలో పలు అక్రమాలు చోటు చేసుకున్నాయని, అధికారులు దరఖాస్తులను పరిశీలించి బాధ్యులపై కఠిన చర్యలు తీసు కోవాలని ఎంఎల్‌సి విటపు బాలసుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్యంగా ఏ ఎన్నికల్లో అయినా పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసిన తరువాత పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ప్రస్తుత ఎంఎల్‌సి ఎన్నికల్లో అందుకు విరుద్ధంగా అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థి ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గత 10 రోజుల నుంచి ప్రయివేట్ పాఠశాలలకు చెందిన యాజమాన్యాలు అక్రమ పద్ధతుల్లో అనర్హులైన వారిని ఓటర్లుగా పేర్లు నమోదు చేయించారని అంశంపై పరిశీలన చేశామన్నారు. ఈ పరిశీలన ఇంకా కొనసాగుతుందన్నారు. ఈ పరిశీలనలో ఎన్నో అక్రమాలు చోటు చేసుకున్నట్లు గుర్తించామన్నారు. ఈ అక్రమాలను పరిశీలిస్తే ఇంతటి దుర్మార్గం, ఈ అభ్యర్థి గెలుపుకోసం ఇంతటి దిగజారుడుతనానికి పాల్పడవచ్చు అన్నది తామే ఇప్పటి వరకు చూడలేదన్నారు. ఇన్‌చార్జి డిఇఒ సుబ్బారావు బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి సర్వీసు సర్టిఫికెట్లను ఏమాత్రమూ పరిశీలించకుండా తన ఇష్టానుసారంగా సంతకాలు పెట్టారన్నారు. ఈ అధికారికి ఎటువంటి సంబంధం లేని ఇంటర్మీడియట్ అధ్యపకులకు సైతం సంతకాలు పెట్టారన్నారు. వాస్తవానికి ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకొనే వారు మూడు సంవత్సరాలు సర్వీసు కలిగి ఉన్నారా..లేదా అన్న అంశాన్ని పరిశీలించిన దాఖలాలు లేవన్నారు. దరఖాస్తు చేసుకునే వారు నిజంగా ఉపాధ్యాయుడా.. లేక మాంసం కొట్టులో పనిచేసేవ్యక్తా అన్నది సైతం పరిశీలించలేదన్నారు. 7.8 వందల ఓట్లపై సంతకం చేశారన్నారు. ఇన్‌చార్జి డిఇఒ సుబ్బారావు సంతకం చేసిన ప్రతి దరఖాస్తును పరిశీలించాలని డిమాండ్ చేశారు. అక్రమాలు జరిగినట్లు గుర్తిస్తే ఎన్నికల కమిషన్ నియమ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ తన అధికారాన్ని ఇతరులకు అప్పగించి సంతకాలు చేయించారన్నారు. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన సర్వీసు సర్టిఫికెట్‌పై ఇతరులు సంతకం పెట్టడం ఎంత వరకు న్యాయమన్నారు. ఇటువంటి సంతకాలు కృష్ణదేవరాయ కళాశాలకు చెందిన దరఖాస్తులన్నింటిపై చేసి ఉన్నారన్నారు. రిజిస్ట్రార్ సంతకం చేశారా... ఆయన పేరుతో మరొకరు చేశారా అన్నది విచారణ చేసి నిర్ధారించాలన్నారు. ఎన్‌బికెఆర్ ఇంజినీరింగ్ కళాశాల చెందిన దరఖాస్తులు అధికంగా ఉన్నాయన్నారు. ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన కొన్ని దరఖాస్తులపై వైస్‌ఛాన్సలర్ సంతకం చేశారన్నారు. గీతాంజలి కళాశాలకు చెందిన 95 దరఖాస్తులు అందజేసి ఓటర్లుగా నమోదు చేశారన్నారు. ఆత్మకూరులో 10 సంవత్సరాల నుంచి మాంసం కొట్టులో పనిచేస్తున్న ఓ వ్యక్తిని ఓటరుగా నమోదు చేశారన్నారు. సుమారు 500లకు పైగా అనర్హులైన వారి పేర్లను ఓటరుగా నమోదు చేశారని, వీటికి సంబంధించిన ఆధారాలు అధికారులకు అందజేశామన్నారు. వీటన్నింటినీ పరిశీలిస్తే నూతనంగా ఓటర్లుగా చేరిన పేర్లలో 60 శాతం అనర్హులున్నట్లు తేలుతుందన్నారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పి.బాబురెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఓటర్లుగా చేరేందుకు అభ్యర్థులు చేసుకున్న ప్రతి దరఖాస్తును బిఎల్ఒలచే జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించాలని డిమాండ్ చేశారు.తూర్పు, పశ్చిమ ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి పి.బాబురెడ్డి మాట్లాడుతూ పాఠశాల విద్యాశాఖ వారి వైబ్సైట్ ప్రస్తుతం పనిచేస్తున్న ఉపాధ్యాయుల వివరాలన్నీ అందుబాటులో ఉన్నాయని, జ్ఞానభూమి పోర్టల్లో ఇంటర్మీడియేట్, డిగ్రీ అధ్యాపకుల వివరాలు ఎపిసిటిఈ పోర్టల్లో ఇంజనీరింగు కళాశాల అధ్యాపకుల వివరాలు లభిస్తాయన్నారు. వీటి ఆధారంగా మాత్రమే వీరి సర్వీసు సర్టిఫికెట్లను అధికారులు ధ్రువీకరించాల్సి ఉందన్నారు. జిల్లాలో అందుకు విరుద్ధంగా అధికారులు అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి ఇష్టానుసారంగా సర్టిఫికెట్లపై సంతకాలు చేశారన్నారు. ప్రస్తుత డ్రాఫ్ట్ ఓటర్ల లిస్టులోని చాలామంది ప్రయివేటు టీచర్ల పేర్లు పై పోర్టల్స్ లేవన్నారు. ఉపాధ్యాయుడు పేర్లు లేవంటే అర్థం వీరందరు అసలు ఉపాధ్యాయులే కాదని రుజువవుతుందన్నారు. ఇలాంటి దరఖాస్తుదార్ల సర్వీసు సర్టిఫికెట్లను జిల్లాల్లో అధికారులు ఉద్దేశ పూర్వకంగా ధ్రువీకరించిన అధికార్లపై పై చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘాన్ని కోరనున్నట్లు తెలిపారు. తొలుత యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జివి చలపతి శర్మ మాట్లాడుతూ యుటిఎఫ్ మొదటి నుంచి ఓటరు నమోదు కార్యక్రమంలో అనేక అక్రమాలు చోటు చేసుకుంటాయని చెబుతున్నదన్నారు. ఈ అక్రమాలపై కలెక్టర్‌కు ఎంఎల్‌సి విటపు బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశామన్నారు. ప్రధానంగా ప్రయివేట్ సంస్థలనుంచి అధిక సంఖ్యలో అనర్హత కలిగిన వారిని ఉపాధ్యాయ నియోజకవర్గం ఓటర్లుగా నమోదు చేశారన్నారు. సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అచ్చయ్య, జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

మహిళలపై లైంగిక వేధింపులను అరికట్టాలి

ఐద్వా జిల్లా కమిటీ


కరపత్రం ఆవిష్కరిస్తున్న ఐద్వా నేతలు

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లా వ్యాప్తంగా వరుసగా చోటు చేసుకుంటున్న ఘటనలను పరిశీలిస్తే మహిళలకు, బాలికలకు ఇంటా బయటా రక్షణ కరువైందని ఐద్వా జిల్లా నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం నగరంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లోని ఐద్వా జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు నిత్యం చోటు చేసుకుంటు న్నాయన్నారు. నగరంలో ఇటువంటి ఘటనలు అధికమైపోయా యన్నారు. కార్పొరేట్ స్కూళ్లలో చిన్నపిల్లలపై, బాలికలపై లైంగిక వేధింపులు జరుగుతు న్నాయన్నారు. వరుస సంఘటనలపై పిల్లల తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నా రన్నారు. ఐక్య రాజ్యసమితి మహిళల హింసా వ్యతిరేక దినోత్సవాన్ని ప్రకటించినప్పటికీ ఆదిశగా ఎటువంటి చర్యలు ప్రభుత్వం చేపట్టడం లేదన్నారు. నవంబరు 25 నుంచి డిసెంబరు 10 మానవహక్కుల దినోత్సవం రోజు వరకు ప్రపంచ వ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నా అవి నామమాత్రంగానే మిగిలిపోతున్నాయన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ముగ్గురు మహిళల్లో ఒక మహిళపై హింసకు గురౌతున్నారన్నారు. ప్రతి ఏటా మహిళలపై జరుగుతున్న హింస పెరుగుతుందని, దేశంలో చూసుకున్నట్లయితే 2020 సంవత్ 3,71,500 కేసులు నమోదు కాగా 2021 సంవత్ 4,28,278 కేసులు నమోదు అవుతున్నాయన్నారు. రోజుకు 86 అత్యాచారాలు జరుగుతున్నాయని, సగటున గంటకి 49 నేరాలు మహిళలపై జరుగుతున్నాయి. ప్రతి 77 నిమిషాలకు ఒక వరకట్న హత్య జరుగుతుం దన్నారు. ఐద్వా నాయకురాలు ఎ.రమమ్మ మాట్లాడుతూ జిల్లాలోని మర్రిపాడు మండలంలో స్నేహం పేరుతో మహిళపై అత్యాచారం హత్య, నగరంలో మున్సిపల్ కార్మికురాలిపై దాడి, అత్యాచారానికి ప్రయత్నించడం జలు జిల్లాలో జరిగాయని... వేనేమాను మేనకోడలిపై అత్యాచారానికి ప్రయత్నించడం ఘటనలు జరుగుతున్నాయని ..కొత్తూరులోని తెలుగుగంగ కాలనీ వద్ద ఓ వెల్ స్కూల్లో మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడడం ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో ఘటనలు జరిగాయన్నారు. మద్యం, గంజాయి, మాదక ద్రవ్యాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం, అశ్లీల చిత్రాలు మహిళలపై హింసను పెంచే విధంగా ఉన్నాయన్నారు. అశ్లీల చిత్రాలను నిరోధించాలని, మద్యాన్ని నియంత్రించాలని గంజాయి, మాదక ద్రవ్యాల వ్యాప్తిని అరికట్టాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ సమస్యల న్నింటిపై ఈనెల 5వ తేదీన గాంధీబొమ్మ సెంటర్ నుంచి వివిఆర్‌సి సెంటర్ వారకు భారీ నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో ఐద్వా రూరల్ సంఘం అధ్యక్షురాలు ఎస్.వరలక్ష్మి, నగర ఐద్వా సంఘం కార్యదర్శి కె.పద్మ, అధ్యక్షురాలు ఎన్.వి.పద్మ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా మైదానాల ప్రయివేటీకరణ ఆపాలి :డివైఎఫ్ఐ



ప్రజాశక్తి-నెల్లూరు : క్రీడా మైదానాల ప్రయివేటీకరణ ఆపాలి, పేఅండ్ ప్లే విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ డివైఎఫ్ఐ రూరల్ కమిటీ ఆధ్వర్యంలో ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో రెండో రోజు సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ నెల్లూరు రూరల్ కమిటీ కార్యదర్శి కండె కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా క్రీడా మైదానాలు అయిన, ఇండోర్ స్టేడియంలు, స్విమ్మింగ్ పూల్స్, జిమ్ సెంటర్లను పేఅండ్ ప్లే పేరుతో ప్రైవేటు కాంట్రాక్టర్లకు లీజుకి ఇవ్వడం అన్యాయం పే అండ్ ప్లే విధానం వల్ల ప్రతిభ ఉండే క్రీడాకారులు క్రీడలకు దూరమయ్యే పరిస్థితి నెలకొంటుందన్నారు. డివైఎఫ్ఐ రూరల్ కమిటీ అధ్యక్షులు వంగాలా శ్రీనివాసులు ఉపాధ్యక్షులు దేవ తాటి సతీష్, కోశాధికారి దబ్బుగుంట శ్రీనివాసులు డివైఎఫ్ఐ కార్యదర్శి వర్గ సభ్యులు దేవరాటి రాజా, గోని చైతన్య, షేక్ ఖాజా బాబు, రూరల్ కమిటీ సభ్యులు దాకా తరుణ్ నాయకులు దేవా డివైఎఫ్ఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

పాదయాత్ర సజావుగా సాగాలి

ప్రజాశక్తి -కందుకూరు : నారా చంద్రబాబునాయుడు 2024లో ముఖ్యమంత్రి కావాలని, పొన్నూరు నియోజకవర్గం ఎంఎల్ఎగా ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రమాణ స్వీకారం చేయాలని కాంక్షిస్తూ వద్దమాడి గ్రామం నుంచి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు ఓ బృందం పాదయాత్ర చేపట్టింది. ఆ పాదయాత్ర మార్గమధ్యంలో కందుకూరు నియోజకవర్గంలోని గుడ్లూరు మండలం మోచర్ల గ్రామం వద్దకు చేరుకుంది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం వారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. టిడిపి అధికార ప్రతినిధి వీరంకి రంగారావు , వై శ్రీనివాసరావు, పి శ్రీనివాసరావు, సిహెచ్ నాగేశ్వరరావు, భాజాపతి తదితరులతో శివరామాట్లాడారు. అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , తెలుగురైతు అధ్యక్షులు నాదెళ్ల వెంకట సుబ్బారావు ఉన్నారు.

సమగ్ర వివరాల నమోదు చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు : నగర వ్యాప్తంగా మౌళిక వసతుల సమగ్ర సమాచారాన్ని రోడ్ మాస్టర్ డేటాలో పొందుపరచాలని కమిషనర్ శ్రీమతి హరిత సచివాలయం అమెనిటీస్ కార్యదర్శులను ఆదేశించారు. రోడ్ మాస్టర్ డేటాలో సమాచార నమోదుపై సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులతో సమీక్షా సమావేశాన్ని కార్యాలయంలో శనివారం నిర్వహించారు. నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు సంపత్ కుమార్, సంజయ్, శేషగిరిరావు, చంద్రయ్య పాల్గొన్నారు.

జగనన్న కాలనీ నిర్మాణ పనులు వేగవంతం

ప్రజాశక్తి-నెల్లూరు : నవరత్నాలు పథకంలో భాగంగా 'పేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించే దిశగా రూపొందిస్తున్న జగనన్న కాలనీల్లో నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశించారు. హౌసింగ్ లే అవుట్ కార్యక్రమంలో భాగంగా రూరల్ నియోజకవర్గం కొండ్లపూడిలోని జగనన్న కాలనీ లే అవుట్ ను అధికారులతో కలిసి కమిషనర్ శనివారం పరిశీలించారు. హౌసింగ్ విభాగం అధికారులు, సచివాలయం కార్యదర్శులు, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

నవరత్నాల అమలుపై సమీక్ష

ప్రజాశక్తి -ఉలవపాడు : ఉలవపాడులోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం జగనన్న కాలనీలు, పేదలందరికీ ఇళ్లు తదితర అంశాలపై సమీక్ష జరిగింది. పి ఎం ఏ వై గ్రామీణ్, జగనన్న కాలనీలో ప్రోగ్రెస్ గురించి రివ్యూ చేయడమైనది. సదరు సమావేశానికి మండల స్పెషల్ ఆఫీసర్ వెకటేశ్వరరావు, మండల అభివద్ధి అధికారి ఎల్. చెంచమ్మ, హౌసింగ్ ఏఈ గౌస్ బాషా, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఉలవపాడు : సిఐటియు నెల్లూరు జిల్లా 11వ జిల్లామహాసభలు ఈనెల 11,12 తేదీలలో ఆత్మకూరులో జరుగుతున్నాయని, కార్మికులు, ఉద్యోగులు, స్కిం వర్కర్లు, అసంఘటిత రంగ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి జీవీబీ కుమార్ కోరారు. శనివారం ఆయన స్థానిక సిఐటియు కార్యాలయంలో మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు వాకా లతారెడ్డి ఎస్.డి. గౌస్ బాషా, కోశాధికారి వీసం. విజయ్, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు), ఉలవపాడు ప్రాజెక్టుకమిటీ అధ్యక్షులు సి.హెచ్.ఇందిరావతి, మండల ఆటో యూనియన్ (సిఐటియు) అధ్యక్షుడు ఎస్‌డి.జహీర్, ఎస్‌కె. సుభాని పాల్గొన్నారు.

మొక్కలు పెంపకం అవసరం

ప్రజాశక్తి -వెంకటాచలం : విఎస్‌యు జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో, కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయంలో లీడ్ బొటనికల్ గార్డెన్ సంయుక్తంగా వివిధ రకాల ఔషధ మొక్కల సంరక్షణ కార్యక్రమాన్ని శనివారం చేపట్టాయి. ఇందులో భాగంగా తొలి దశలో ఈ రోజు కొన్ని అరుదైన కలువ మొక్కలను విఎస్‌యులో సంరక్షించే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి రిజిస్ట్రార్ డాక్టర్ పి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి ప్రోత్సాహం అందించిన విఎస్‌యు ఉపకులపతి ఆచార్య జిఎం సుందరవల్లికి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ప్రిన్సిపాల్ ఆచార్య జి విజయ ఆనంద కుమార్ బాబు, ఎన్ఎస్ఎస్ సమన్వయ కర్త డాక్టర్ ఉదయ్ శంకర్, అల్లం ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ కె. సునీత, డాక్టర్ కె . విద్యాప్రభాకర్, అధ్యాపకులు డా. టి వీర రెడ్డి, డా. యం హనుమ రెడ్డి , డాక్టర్ వెంకట్రాయులు , ఆర్ మధుమతి పాల్గొన్నారు.

పూడిపర్తిలో 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి -వెంకటాచలం : ప్రజలు తమ ప్రభుత్వ పాలన పట్ల నూటికి నూరు శాతం సంతప్తి వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.సర్వేపల్లి నియోజకవర్గం వెంకటాచలం మండలం పూడిపర్తి గ్రామంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రికి గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. సుమారు నాలుగు కోట్ల రూపాయల అభివద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అనంతరం ప్రతి ఇంటికి వెళ్లిన మంత్రి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రతి హామీని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి పరిపాలన పట్ల సంతప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. నుడా వైస్ చైర్మన్ బాపిరెడ్డి, ఎంపిడిఒ సుస్మిత, తహశీల్దార్ నాగరాజు, సర్పంచ్ శ్రావణి, ఎంపిటిసి రఘునాథ్ రెడ్డి, ఈదగాలి ఎంపిటిసి రఘునందన్ రెడ్డి, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రుణాల మంజూరుకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు : నవరత్నాలు పథకంలో రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ గహాలు అందించే కార్యక్రమంలో భాగంగా నిర్మించిన టిడ్కో గహాలకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించి, లబ్ధిదారులకు త్వరితగతిన కేటాయించాలని అధికారులను కమిషనర్ హరిత ఆదేశించారు. టిడ్కో గహాల కేటాయింపు ప్రగతిపై మెప్మా, హౌసింగ్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని కమిషనర్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు.

టిడ్కో గృహాలను పంపిణీ చేయాలి : సిపిఐ

ప్రజాశక్తి -కందుకూరు : ముఖ్యమంత్రి రాజకీయ పంతానికి పోకుండా చంద్రబాబు నాయుడు హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను వెంటనే లబ్ధిదారులకు అప్పగించాలని సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు డిమాండ్ చేశారు. సిపిఐ ప్రతినిధి బందం శనివారం టిడ్కో ఇల్లు పరిశీలనకు వెళ్ళిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సిపిఐ నాయకులు వై ఆనందమోహన్, రామారావు, బాల బ్రహ్మాచారి ,ఏఐవైఎఫ్ నాయకులు వెంకట్రావు, ప్రజా సంఘాల నాయకులు సత్యనారాయణ, రవికుమార్ పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం..

టిడిపి నేత ఇంటూరి రాజేష్

ప్రజాశక్తి -కందుకూరు : పామూరు రోడ్డులో ఉన్న నెల్లూరు పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్ క్యాంపు కార్యాలయంలో రాజేష్‌ని పట్టణంలోని 25వ వార్డు కి చెందిన ఎస్‌సి కాలనీ నాయకులు శనివారం కలిశారు. అద్దంకి జక్కరయ్య, అతని అనుచరులు కలిసి ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై టిడిపి కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలను ఇంటూరి రాజేష్ దష్టికి వారు తీసుకెళ్లారు. తీసుకువచ్చారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ వచ్చేది టిడిపి ప్రభుత్వమని, ఎవరూ అధైర్యపడొద్దని తెలిపారు. అండగా ఉంటానన్నారు. 25 వార్డు మాజీ అధ్యక్షులు మాదాల రవీంద్ర, అద్దంకి జక్కరయ్య, ఇత్తడి యెహోూను, పాలిచర్ల పరిశుద్, ఏ ఏసుదాస్, టి వినోద్, బ్రాహ్మయ్య, రాజశేఖర్, విజయ్, రాజు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు డివిజన్ జీవనజ్యోతి దివ్యాంగ వికాస సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఉప్పు చెరువులోని కార్యాలయం వద్ద అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వేడుకలు శనివారం నిర్వహించారు. టిసిహెచ్ మాల కొండయ్య అధ్యక్షత వహించారు.



గోనుగుంట వెంకటేశ్వర్లు (తిమోతి) దుప్పట్లు, పట్టణ వైసిపి అధ్యక్షులు షేక్ రఫీ చీరలు అందజేశారు. సేవా సంస్థ అధ్యక్షుడు చనమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో గల వివిధ మండలాల నుండి 70 మందికి పైగా దివ్యాంగులకు చీరలు, దుప్పట్లు, భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ప్రముఖ లాయర్ గౌడిపేరి కోటేశ్వరరావు దివ్యాంగులను ఉద్దేశించి ప్రసంగించినారు. స్థానిక పాస్టర్లు ఆర్ఎస్ రాజన్న, ధనరాజ్, మోజెస్, శాంసన్, సేవాసమితి కార్యదర్శి శీలం వెంకటేష్, కౌశాధికారి నూకతోటి హరిబాబు, దివ్యాంగ నాయకులు పర్రె వెంకటేశ్వర్లు, తన్నీరు శీను, ప్రేమ్, విశ్వ, మైత్రేశ్, నితీష్, తేజ, చందన్, శ్రీధర్, అరుణ వెంకటేష్, ప్రిస్కిల్ల, ఎమేల్య, సంతోషమ్మ, చార్లెస్ పాల్గొన్నారు.

తపాలా కార్యాలయంలో అక్రమాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని వరిగొండ పోస్టాఫీసులో అవ కతవకలు చోటుచేసుకున్నాయి.ఆ పోస్టాఫీసులో వందల సంఖ్యలో ఫిక్స్‌డ్, రికరింగ్ డిపాజిట్లు గల్లంతైనట్లు తెలిసింది పోస్టుమాస్టర్ ఫోర్జరీ సంతకాలతో డిపాజిట్లను స్వాహా చేసినట్లు తెలు స్తోంది. బాధితుంతా కూలిపనులు చేసుకునే నిరుపేదలు కావడంతో వారంతా లబోది బోమంటున్నారు.దీనిపై ఉన్నతాధి కారులు విచారిం చనున్నారురు.తాను రూ. 50 మే కట్టా.. నా డబ్బులు వస్తాయో లేదో అర్థం కావడంలేదు.. న్యాయం చేయాలని అని తోట సుబ్బరత్నమ్మ వేడుకుంది.

పెంచలకోనలో కళ్యాణమహోత్సవం

రాపూరు : మండలంలోని పెంచలకోన క్షేత్రం శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారికి శనివారం కళ్యాణోత్సవం జరిగింది. మంగళ వాయిద్య, గిరి జనుల వాయిద్య నడుమ సహస్రదీపాలంకరణ వైభవంగా నిర్వహించారు.

క్రీడాకారులకు అభినందనలు

ప్రజాశక్తి -కందుకూరు : తైక్వాండో పోటీల్లో ప్రతిభ కనపరిచిన క్రీడా కారులను శనివారం ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి అభి నందిచారు. గత నెల 25, 26, 27 తేదీల్లో నంద్యాలలోని రామకష్ణ పీజీ కాలేజ్ ఇండోర్ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండవ రాష్ట్ర స్థాయి టైక్వాండో పోటీలు జరిగాయి.ఈ పోటీల్లో కందుకూరుకు చెందిన క్రీడాకారులు పథకాలు సాధించారని టైక్వాండో జిల్లా కార్యదర్శి ఎస్‌కె.అబ్దుల్ సలాం తెలిపారు. కందుకూరు నుంచి 31 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.పథకాలను సాధించిన క్రీడాకారులు, కోచ్ పిఆఖిల్‌ను ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి , టైక్వాండో జిల్లా కార్యదర్శి ఎస్‌కె.అబ్దుల్ సలాం అభినందించారు.

రాష్ట్రానికి వన్నె తెచ్చే ప్రాజెక్టుల్లో..

'రామాయపట్నం' పోర్టు..

కలెక్టర్ చక్రధర్‌బాబు -పునరావాస పనులు ప్రారంభం



చెక్కు పంపిణీ చేస్తున్న కలెక్టర్, ఎంఎల్ఎ

ప్రజాశక్తి -కందుకూరు : రాష్ట్రానికి వన్నె తెచ్చే ప్రాజెక్టుల్లో రామాయపట్నం పోర్టు ముందు వరుసలో ఉంటుందని, పోర్టు ఏర్పాటుకు భూములిచ్చిన కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉండి మెరుగైన పునరావాస వసతులు కల్పిస్తామని కలెక్టర్ కె వి ఎన్ చక్రధర్ బాబు పేర్కొన్నారు. శనివారం గుడ్లూరు మండలం, రామాయపట్నం పోర్టు భూ నిర్వాసిత కుటుంబాలకు పునరావాస సహాయ కార్యక్రమాల్లో భాగంగా రామాయపట్నం సమీపంలో ఏర్పాటు చేసిన ఆర్ అండ్ ఆర్ కాలనీకి ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, కందుకూరు సబ్ కలెక్టర్ శోభికతో కలిసి జిల్లా కలెక్టర్ కె వి ఎన్ చక్రధర్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో కలెక్టర్ మాట్లాడారు. రామాయపట్నం పోర్టు ఏర్పాటుతో వ్యవసాయ, మైనింగ్ ఉత్పత్తుల ఎగుమతి, దిగుమ తులకు అనుకూలంగా ఉండి, నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు విరివిగా లభిస్తాయన్నారు. ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి మాట్లాడుతూ పోర్టు నిర్వాసిత గ్రామాల ప్రజలకు చెప్పిన మాటకు కట్టుబడి నూరు శాతం హామీలు నెరవేరుస్తున్నట్లు చెప్పారు. ఎవరెన్ని కుట్రలు చేసినా, ప్రలోభాలకు గురిచేసినా నీతి నిజాయితీ గల మత్స్యకారులు వాటిని తిరస్కరించారని, ప్రభుత్వంపై నమ్మకంతో పోర్టు ఏర్పాటుకు, ఈ ప్రాంత సమగ్రాభివద్ధికి తమ భూములను అందించారని చెప్పారు. మత్స్యకారులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నట్లు చెప్పారు. జాయింట్ కలెక్టర్ కూర్మానాథ్ మాట్లాడుతూ అత్యంత వేగంగా రామాయపట్నం పోర్టు పునరావాస ప్రక్రియను చేపట్టామన్నారు. గతంలో ఎక్కడా కూడా ఇంత వేగంగా చేపట్టిన దాఖలాలు లేవన్నారు. సబ్ కలెక్టర్ శోభిక మాట్లాడుతూ రామాయపట్నం పోర్టును 2023 డిసెంబర్ లోగా పూర్తిచేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు చెప్పారు. అనంతరం మొండివారి పాలెంకు చెందిన 111 కుటుంబాలకు సుమారు రూ. 22 కోట్ల 49 లక్షల విలువైన భూ నష్టపరిహార చెక్కులను, ఇంటి నివేశ పట్టాలనుకలెక్టర్, ఎంఎల్ఎ చేతుల మీదుగా పంపిణీ చేశారు.తొలుత ఆర్ అండ్ ఆర్ కాలనీలో రామాలయ నిర్మాణానికి జిల్లా కలెక్టర్, కందుకూరు ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్, కందుకూరు సబ్ కలెక్టర్ భూమి పూజ చేశారు. రామాయపట్నం పోర్టు మేనేజింగ్ డైరెక్టర్ ప్రతాప్ రెడ్డి, లైజనింగ్ ఆఫీసర్ ఐ వెంకటేశ్వర రెడ్డి, గుడ్లూరు తాసిల్దార్ లావణ్య, ఎంపీపీ పులి రమేష్, గ్రామ కాపు పోలయ్య, పోర్టు నిర్వాసిత గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

22 .49 కోట్ల చెక్కులు పంపిణీ



ప్రజాశక్తి -గుడ్లూరు : రామాయపట్నం పోర్టు భూ నిర్వాసిత గ్రామమైన మొండివారిపాలెంకు చెందిన కుటుంబాలకు పునరావాస సహాయ కార్యక్రమాల్లో భాగంగా రామాయపట్నం సమీపంలో ఏర్పాటు చేసిన ఆర్ అండ్ ఆర్ కాలనీకి శనివారం భూమి పూజ చేశారు. కలెక్టర్ చక్రధర్‌బాబు, ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక పాల్గొన్నారు. మొండివారి పాలెంకు చెందిన 111 కుటుంబాలకు సుమారు రూ. 22 కోట్ల 49 లక్షల విలువైన భూ నష్టపరిహార చెక్కులను, ఇంటి నివేశ పట్టాలను కలెక్టర్ ఎంఎల్ఎ, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ అందజేశారు. ఆర్ అండ్ ఆర్ కాలనీలో రామాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు.

వికలాంగులను ఆదుకుంటాం..

నెల్లూరు : ప్రభుత్వం వికలాంగులను అన్ని విధాల ఆదుకుంటుందని, వారి సంక్షేమం కోసం అనేక కార్యక్రమంలో అందించాలని ఆలోచనలతో పనిచేస్తుందని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని నూతన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వద్దులు దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి హాజరై మాట్లాడారు. వద్ధులు విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు నాగరాజకుమారి, కాంపోజిట్ ప్రాంతీయ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ రాజా మణిపాల్, డిఆర్డిఏ పిడి సాంబశివారెడ్డి, జడ్పీ సీఈవో చిరంజీవి ఉన్నారు.

తోటపల్లిగూడూరు : మండలంలోని భవితా కేంద్రంలో శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. ఉపాధ్యాయులు ఇంగిలాల బాలకష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జెడ్పిపి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రియాజ్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రత్యేక ఉపాధ్యా యులు రామచంద్రయ్య, ఐఇఆర్ పిలు ఎస్.కె. షాన్వాజ్, లావణ్య పాల్గొన్నారు.

వెంకటాచలం : స్థానిక భవిత సెంటర్‌లో వికలాంగుల దినోత్సవం శనివారం నిర్వహించారు. ఆటల, పోటీలు నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి వి. పార్థసారథి బహుమతులు అందజేశారు. పిల్లల తల్లిదండ్రులు, షేక్ ఫర్విన్– ప్యూర్ స్మైల్ చారిటీ సంస్థ సమన్వయకర్త టి. బాబు, సైరా సుల్తానా పాల్గొన్నారు.

రాపూరు : ప్రపంచ వికలాంగుల దినోత్సవ సందర్భంగా మండలంలోని విద్యా వనరుల కేంద్రం" భవిత కేంద్రం" నందు ప్రపంచ వికలాంగుల దినోత్సవం నిర్వహించారు. మండలంలో ఉన్నటువంటి వికలాంగుల పిల్లలందరినీ ఆహ్వానించి భవిత కేంద్రంలో వారికి ఆటలు, సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఎంఇఒ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్వా రైతులకు 'ఇదేం ఖర్మ'..!

ప్రజాశక్తి -కందుకూరు : జిల్లాలోని సర్వేపల్లి నియోజకవర్గం, తోటపల్లి గూడూరు మండలం, మహాలక్ష్మి పురంలో టిడిపి ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన "ఇదేం ఖర్మ ఆక్వా రైతులకు" సభలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం పాల్గొన్నారు. ఆక్వా రైతులు పడుతున్న కష్టనష్టాలను దష్టిలో పెట్టుకొని టిడిపి ఈ కార్యక్రమం నిర్వహిం చింది. ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ రానున్నది టిడిపి ప్రభుత్వమేనని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి హోదాల ఆక్వా రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు కల్పిస్తారని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ముఖ్యనేతలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని బీద రవిచంద్ర, బీద రవిచంద్ర, నెల్లూరు పార్ల మెంట్ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , కందుకూరు నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు నాదెళ్ళ వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

నిఘా లేదు.. చర్యల్లేవు..

పురుగుమందుల విక్రయాల్లో అవకతవకలు

ప్రజాశక్తి -పొదలకూరు : మండలంలో పురుగుమందుల విక్రయాలపై నిఘా లేదు.. అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు లేవు.. ఇదీ మండల వ్యవసాయ శాఖాధికారులు నిర్వాహకం. మండలంలోని కొంత మంది పురుగుమందుల దుకాణాదారులు పొరుగు రాష్ట్రాల నుంచి ఆన్లైన్ ద్వారా గడ్డి మందులు, పురుగు మందులను తెప్పించుకుంటున్నారు. వాటిని అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. దీనిపై స్పందించిన స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు శనివారం పొదలకూరులోని పురుగుమందుల దుకాణాదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. మీడియాలో వస్తున్న కథనాలపై చర్చించారు. మీరు జాగ్రత్త పడండి.... అని సూచించినట్లు సమాచారం. ఎరువులు, పురుగుమందుల దుకాణాదా రుల నుంచి ప్రతినెల స్థానిక వ్యవసాయ శాఖ అధికారులకు మామూళ్లు వెళ్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మీడియాలో కథనాలు వస్తే నిఘా పెట్టి ఎవరు అక్రమాలకు పాల్పడుతున్నారనే విషయాన్ని తెలుసు కోకుండా సమావేశాలు పెట్టి దుకాణదారులను అప్రమత్తం చేయడంపై పలు విమర్శలు వస్తున్నాయి. ప్రతి ఏడాది ఇలా పొరుగు రాష్ట్రాల నుంచి తెచ్చి అధిక ధరలకు విక్రయిస్తూ మండల రైతులకు ఎరువులు, పురుగుమందులు అయిపోయాయనిచెబుతున్నట్లు పలువురు రైతులు చెబుతున్నారు. పొదలకూరు లో జరుగుతున్న అక్రమాలపై జిల్లా స్థాయి అధికారులు స్పందించి విచారణ చేసి వాస్తవాలను వెలుగులోకి తేవాలని రైతులు

రైతులను ఇబ్బంది పెట్టొద్దు

ప్రజాశక్తి -వెంకటాచలం : రాజకీయాల కోసం రైతులను ఇబ్బంది పెట్టొద్దని పలువురు రైతులు పేర్కొన్నారు. శనివారం వెంకటాచలం వెంకటాచలంలోని సీతమ్మ చలివేంద్ర భూముల విషయమై మాట్లాడారు. సీతమ్మ చలివేంద్రం భూములపై రాజకీయ నాయకులు నిత్యం రాద్ధాంతం చేస్తున్నారన్నారు.సీతమ్మ చలివేంద్రం భూములు గత 120 ఏళ్ల నుంచి తమ పూర్వీకులు నుండి ఇప్పటివరకు మా స్వాధీనంలో ఉన్నాయన్నారు. వాటిని తామే సాగుచేసుకుంటున్నామన్నారు. పట్టాలు ఇప్పించాలని అప్పట్లో మంత్రిగా టిడిపి నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి,అధికారులు చుట్టూ ఎన్నోసార్లు తిరిగామన్నారు. అవి ఎండోమెంట్ భూములని కాలయాపన చేశారని తెలిపారు. ప్రస్తుతం మంత్రి గోవర్ధన్ రెడ్డి కషితో ఉన్న రైతుల పేర్లను అడంగల్ లో పెట్టించా మన్నారు. దీంతో ఆయనకు కతజ్ఞతలు తెలుపుతున్నామని రైతులు మందల పెంచలయ్య, చండి సుబ్రహ్మణ్యం, చల్లా రమణయ్య, రవికుమార్ పాల్గొన్నారు.

మైనార్టీల స్కాలర్‌షిప్‌లు రద్దు దారుణం

- వెంటనే పునరుద్ధరించాలని ఎంపిజె డిమాండ్

ప్రజాశక్తి-కావలి : 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు చదివే మైనారిటీ విద్యార్థులకు అందించే ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్‌లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయటం దుర్మార్గం అని మూవ్‌మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు షేక్.రఫీ అహమ్మద్ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే మైనారిటీ వర్గ ప్రజలు ఉపాధి లేక వచ్చే కొద్దిపాటి స్కాలర్‌షిప్‌తో చదువులు సాగిస్తున్న మైనారిటీ విద్యార్థులకు ఆ చదువులు కూడా అందకుండా దూరంచేసేందుకు కేంద్ర ప్రభుత్వం మైనారిటీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ రద్దు చేసిందన్నారు. ఇలాంటి దుశ్చర్యలను ప్రతి ఒక్కరూ తీవ్రంగా ప్రతిఘటించాలని ఎంపిజె ప్రజల తరఫున డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే స్కాలర్ షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకొని పాఠశాల ద్వారా ఫార్వర్డ్ చేసిన దరఖాస్తులను రద్దు చేయడం తీవ్ర ఆక్షేపణీయమన్నారు. ఇకనైనా మైనారిటీ విద్యార్థులకు మెట్రిక్ స్కాలర్‌షిప్‌లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

మాజీ సర్పంచ్‌కు బెదిరింపులు

ప్రజాశక్తి-కావలి : కొండాపురం మండలం వెలిగండ్ల గ్రామ సర్పంచి కుమారుడు, వైసిపి నేత రమేష్ తమను చంపుతామని బెదిరిస్తున్నట్లు వెలిగండ్ల మాజీ సర్పంచ్ కొరివి కోటేశ్వరరావు వాపోయారు. కావలి జర్నలిస్ట్ క్లబ్‌లో శనివారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తన సొంత స్థలంలో రోడ్డు వేస్తుండడంతో తనకు స్థానికంగా న్యాయం జరగక హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. దీనిపై ఆ గ్రామ సర్పంచి కుమారుడు రమేష్ అవాస్తవాలు ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. తనవద్ద ఉన్న ఆధారాలు, గతంలో స్థలం మాదేనంటూ కోర్టు ఇచ్చిన తీర్పు, స్టే ఆర్డర్ ఆధారాలు అధికారుల ముందు పెట్టానన్నారు. కానీ సర్పంచి అధికారం చలాయిస్తున్న రమేష్ స్థానికంగా ఉండరని బెదిరిస్తున్నారన్నారు. తాను ఇంటిలో లేని సమయంలో రమేష్ ప్రోద్బలంతో ఆయన మనుషులు తన భార్యను బెదిరిస్తున్నట్లు తెలిపారు. వారు తమను చంపే ముందే తామే ఆత్మహత్య చేసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఘనంగా జిల్లా నాయకులకు సన్మానం



ప్రజాశక్తి-ఉదయగిరి : నెల్లూరులోని వైసిపి కార్యాలయంలో వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ మీరా మోహిన్, జిల్లా డిప్యూటీ మేయర్ ఖలీల్, వైసిపి జిల్లా మైనార్టీ అధ్యక్షులు హంజా హుస్సేనీలకు శనివారం వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్ గడియాల్ యస్దాని బాషా వైసిపి నాయకులతో కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా యస్దానిబాషా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి వక్ఫ్‌బోర్డ్ డైరెక్టర్‌గా చేసిన శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారికి రుణపడి ఉంటానని తెలిపారు. చైర్మన్ మీరామోహినీను ఉదయగిరిలోని గండిపాలెం రోడ్డులో ఉన్న వక్ఫ్‌బోర్డ్ ఆస్తులను ఆక్రమణ చేయబడిన స్థలాన్ని వక్ఫ్ మండలిక డెవలప్ చేయాలని కోరారు. అలాగే నియోజవర్గంలో వక్ఫ్‌బోర్డ్ ఆస్తులను కాపాడాలని కోరగా తప్పకుండా నియోజవర్గానికి ఎప్పుడు తన సహాయ సహకారాలు చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డ్ సర్వేయర్ ముస్తఖా హుస్సేన్, డైరెక్టర్ ఖిల్జీసలీం, వైసిపి నాయకులు ఉప్పుటూరు శీను, యస్దాని, సికిందర్, దాదాభాషా, లాడెన్, సుభాని, పెంచలయ్య, సుందర బాబు, సురేష్, ఉప్పుటూరి రమణ, వెంకటస్వామి పాల్గొన్నారు.

'మన ఫౌండేషన్' అధినేతకు సన్మానం



ప్రజాశక్తి-ఉదయగిరి : మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డిని డిపో మేనేజర్, యుటిఎఫ్, సిఐటియు డిపో కార్మికుల నాయకులతో సన్మానం చేశారు. శనివారం స్థానిక ఆర్‌టిసి డిపో కార్యాలయం లో 500 మంది విద్యార్థులకు మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి బస్సు పాసులకు రూ.30 వేల నగదును అందజేసినందుకు మేనేజర్ యుటిఎఫ్ కార్మిక సంఘ నాయకులు ఆయనను ఘనంగా పూలమాల శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఉపాధ్యాయ నాయకులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును వారి ఇబ్బందులను గుర్తించి ఉచిత బస్సు పాసులు అందజేయడం ఓ గొప్ప మంచి కార్యక్రమాన్ని ఆయన్ను సన్మానించడం సంతోషంగా ఉందన్నారు. ప్రజా విద్యార్థి సమస్యలకు కృషి చేస్తున్న మన ఫౌండేషన్ అధినేత మరెన్నో ఉన్నతస్థాయికి చేరాలని కోరారు. రంతయ్యాని మన్నా బాబు, శీను, తదితరులున్నారు.

వేలంలో పంచాయతీకి ఆదాయం

ప్రజాశక్తి-కలిగిరి : గ్రామ పంచాయతీ అద్దె గదులకు వేలం పాటల ద్వారా 1 లక్షా 21 వేల 200 రూపాయల ఆదాయం సమకూరినట్లు కలిగిరి సర్పంచ్ రాగి దివ్య తెలియజేశారు. శనివారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు కలిగిరిలో మెయిన్ రోడ్డులోని 13 అద్దె షాపులకు వేలం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. వేలంలో 12 షాపులను పాటదారులు దక్కించుకున్నారన్నారు. ఇదిలా ఉండగా 12 షాపులకు గాను గత సంవత్సరంతో పోలిస్తే రూ.11,700 అధికంగా ఆదాయం రానుందన్నారు. ఈ నిధులతో గ్రామ పంచాయతీ అభివృద్ధిలో అవసరమైన ప్రాంతాలలో ప్రజలకు అవసరమైన మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేయనున్నామని సర్పంచ్ రాగి దివ్య పేర్కొన్నారు. వేలంలో ఉప సర్పంచ్ పాలూరు కొండారెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సర్వేను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలో జరుగుతున్న ఆయుష్మాన్ భవ సర్వేను వేగవంతం చేయాలని ఎంపిడిఓ ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని బిట్-1 సచివాలయం పరిధిలోని అరుంధతీయవాడలో సిబ్బంది నిర్వహిస్తున్న ఆయుష్మాన్ భవ ఇంటింటి సర్వేను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం సిబ్బంది నుండి చేపడుతున్న సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు వేయాలని, విధులకు యూనిఫారంతో హాజరు కావాలని తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ షేక్ గౌజల ఇమ్రాన్, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

టేబుల్ వితరణ

ప్రజాశక్తి-కావలి : వెంగళరావు నగర్‌లో ఉన్న సంయుక్త సేవా సంస్థ ఉచిత కుట్టుశిక్షణా కేంద్రానికి శనివారం విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎం.అజీజ్‌బాబు కటింగ్ టేబుల్‌ను వితరణ చేశారు. ఈ సందర్భంగా అజీజ్‌బాబు మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కేంద్రానికి కటింగ్ టేబుల్ అవసరమై ఉందని సంస్థ అధ్యక్షుడు సురేంద్ర తనకు తెలియజేసిన వెంటనే కటింగ్ టేబుల్‌ని వితరణ చేసినట్లు తెలిపారు. అనంతరం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర, దాత ఎం.అజీజ్‌బాబు, ట్రైనర్ షేక్.మస్తాన్, కుట్టు శిక్షణ మహిళలు పాల్గొన్నారు.

రక్తదాతలు సమాజానికి అవసరం

ప్రజాశక్తి-కావలి : యువత రక్తదానం తరచుగా చెయ్యాలని, రక్తం అవశ్యకత సమాజానికి చాలా ఉందని జిల్లా రెడ్‌క్రాస్ సభ్యులు దామిశెట్టి సుధీర్‌నాయుడు పేర్కొన్నారు. శనివారం డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం రక్తదాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానంపై ఉన్న అపోహలను గురించి వివరించారు. యువకులందరూ రక్త దాతలు కావాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.రమణ, రవీష్ బాబు పాల్గొన్నారు.

ఎంఎల్‌సి అభ్యర్థి ప్రచారం

ప్రజాశక్తి-సీతారామపురం : తూర్పు రాయలసీమలోని 22 ఉమ్మడి ఉపాధ్యాయ సంఘాలు బలపరచిన ఎంఎల్‌సి అభ్యర్థి అయిన తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి ఎన్.రమణారెడ్డి పేర్కొన్నారు. ఆయన శనివారం సీతారామపురం, బసినేనిపల్లి, బిల్లంపల్లి, అయ్యవారిపల్లి, ఆదర్శ పాఠశాల, కస్తూర్బా విద్యాలయాలను సందర్శించి 2023లో జరిగే ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఆయనవెంట మద్దతిస్తున్న ఎపిటిఎఫ్, ఆర్‌యుపిపి, పిఇటి, పిఆర్‌టియు, ఎస్‌టియు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, ప్రధానోపాధ్యాయులు పి.సుధాకర్, రిటైర్డ్ మండల విద్యాశాఖ అధికారి ఆవుల వెంకటేశ్వర్లు యాదవ్, జయరామిరెడ్డి, పుల్లారెడ్డి, గూడా రమణారెడ్డి ఉన్నారు.

తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : చదువుకునే పిల్లల పట్ల వారి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని కావలి డిఎస్‌పి రమణ పేర్కొన్నారు. శనివారం బిట్రగుంట పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కప్పరాల తిప్ప గ్రామానికి చెందిన మేకల ప్రవీణ్ (చిన్న) అనే వ్యక్తి చెడు వ్యసనాలకు బానిసై శుక్రవారం ఆర్.సి.ఎం పాఠశాలలో క్రీడ మైదానంలో ఆడుకుంటున్న ఇద్దరు పిల్లలను చాక్లెట్ కొనిస్తానని, దాబా హోటల్‌కి తీసుకొని వెళ్తానని చెప్పి వారిని తన బైక్ పైన ఎక్కించికొని పక్కనే ఉన్న జామాయిల్ చెట్లలో తీసుకొని వెళ్లి వారిద్దరిపై లైంగిక దాడి చేశాడని తెలిపారు. పిల్లల తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదును జిల్లా ఎస్‌పి సీరియస్‌గా తీసుకొని ప్రత్యేక బలగాలను పంపి 24 గంటల్లో నిందితుడిని అరెస్ట్ చేశామన్నారు.

11, 12తేదీల్లో సిఐటియు జిల్లా మహాసభలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలో 11, 12 తేదీలలో 11వ సిఐటియు జిల్లా మహాసభలు తొలిసారిగా నిర్వహిస్తున్నట్లు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు జివి శివప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సిపిఎం కార్యాలయంలో సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య సభ అధ్యక్షులుగా వ్యవహరించారు. అనంతరం మహాసభలు పోస్టర్లను ఎపి రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి ఎల్.కె.ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ ఈ మహాసభలకు గౌరవ అధ్యక్షులుగా ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డిని పెట్టి జరుపుకుంటున్నట్లు తెలిపారు. గత మూడు నెలల నుండి మహాసభల ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. 11, 12 తేదీలలో పెద్ద ఎత్తున కార్మికులతో ప్రదర్శన సాగుతుందని తెలిపారు. 11వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఆత్మకూరు ఆర్‌టిసి డిపో వద్ద నుండి భారీ ప్రదర్శన బయల్దేరుతుందని తెలిపారు. ప్రధాన వీధుల్లో నుండి మున్సిపల్ బస్టాండ్ వరకు వచ్చి బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభలో ముఖ్య అతిథులుగా ఎపి సిఐటియు ప్రధాన కార్యదర్శి గఫూర్, గౌరవ అధ్యక్షులుగా ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి హాజరవుతారని తెలిపారు. 12వ తేదీ ప్రతినిధుల సభను ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం నూతన కమిటీని కూడా ఎన్నిక ఉంటుందని తెలిపారు. ఆత్మకూరు పట్టణంలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు మండల స్థాయిలో ప్రతిభ పోటీలు నిర్వహించామన్నారు. పోటీలకు సంబంధించి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను సాంస్కృతిక మేళాల జరిగే సమయంలో బహుమతులు అందజేస్తామని తెలిపారు. 9, 10 తేదీలలో పాత మున్సిపల్ కార్యాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. 11వ తేదీ జరిగే కార్మిక ప్రదర్శనలు, కార్మికులు, ప్రజాతంత్ర వాదులు, అసంఘటితరంగా కార్మికులు అత్యధిక సంఖ్యలో హాజరై మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. అనంతరం సిఐటియు మండల కార్యదర్శి కొండమూరి హజరత్తయ్య మాట్లాడుతూ సిఐటియు ఆధ్వర్యంలో దామోదర సంజీవయ్య థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు ప్రయివేటీకరణ చేయొద్దని అనేక పోరాటాలు చేస్తూ వస్తుందన్నారు. రాబోయే మూడు సంవత్సరాల కాలంలో నెల్లూరు జిల్లాలో కార్మికుల కోర్కెలు ముందుకు తీసుకెళ్లేందుకు కార్మికుల శక్తిని బలోపేతం చేసేందుకు ఈ జిల్లా మహాసభలో వేదికగా నిలుస్తుందని తెలిపారు. మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ సంధాని, జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు గంటా లక్ష్మీపతి, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, ఎలక్ట్రికల్, ఎల్ఐసి, అంగన్‌వాడీ, ఆశా, జెవివి, వైద్యం, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, ఆవాజ్, సిపిఎం, ఆవాజ్, యూనియన్ నాయకులు, బాల కొండయ్య, మహేష్, మల్లికార్జున, యస్దాని, ఎం.నాగేంద్ర, రమేష్, పి.రాధమ్మ, షేక్ షకీల, రమణమ్మ, బాలాజీ, గద్దర్ బాబు తదితరులున్నారు.



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు



మాట్లాడుతున్న తహశీల్దారు చెంచయ్య

రీ సర్వేను వేగవంతం చేయండి

ప్రజాశక్తి-అల్లూరు

గ్రామాల్లో రీ సర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని తహశీల్దార్ చెంచయ్య పేర్కొన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సర్వేయర్, విఆర్‌ఒలతో విస్తృత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకానికి సంబంధించి పూర్తిస్థాయిలో నివేదికను జనవరి 26 కల్లా అందజేయాలని ఆదేశించారు. రెవెన్యూ పరిధిలో ఉన్న ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించి రైతులకు శాశ్వత హక్కులు కల్పించాలని కోరారు. అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులతో మమేకమై సమస్యల పరిష్కార దిశగా కృషి చేయాలని వివరించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ ఫణికుమార్, సర్వేయర్ అన్రూఫ్, విఆర్‌ఒలు రహంతుల్లా, శ్రీనివాసులు, కరిముల్లా, కృష్ణవేణి, పుల్లారావు తదితరులున్నారు.



మాట్లాడుతున్న ఐద్వా మండల అధ్యక్షురాలు మూలి ప్రమీల

మహిళలపై జరిగే అత్యాచారాలను అరికట్టాలి

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మహిళలపై జరిగే అత్యాచా రాల అరికట్టేందుకు శనివారం ఐద్వా మండల అధ్యక్షురాలు మూలి ప్రమీల విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మహిళలపై దాడులు సర్వ సాధారణమై పోయాయన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు వల్ల మహిళలు ఇబ్బందులకు గురవుతున్నారు. మహిళలపై దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. మహిళా చట్టాలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఇటీవల నెల్లూరులో ఓవెల్ స్కూల్, నక్షత్ర స్కూల్‌లో పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు బాలికలపై లైంగిక అత్యాచారాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రహంతుల్లా, ఐద్వా గ్రామ కార్యదర్శి ఖాసింబీ, ప్రిన్సిపాల్ లక్ష్మీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

విచారణ చేపట్టాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి-నెల్లూరు : నెల్లూరు నగర కార్పొరేషన్ పరిధిలోని నక్షత్ర పాఠశాలలో జరిగిన ఘటనకు సంబంధించి అధికారులు విచారణ జరపాలని కెవిపిఎస్ జిల్లా నాయకులు గంప సుధీర్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఆ సంఘ జిలా కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. సదరు పాఠశాలకు సంబంధించి బాలల హక్కుల పరిరక్షణపై విచారణ జరపాలన్నారు. బాలల హక్కుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు.

సహదేవరెడ్డి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-బిట్రగుంట : విశ్వనాథరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామంలో ఉన్న మాజీ సైనికుడు సహదేవరెడ్డి ఇటీవల గుండెపోటుతో మరణించగా, ఆ కుటుంబాన్ని శనివారం ఎంఎల్‌ఎ రామిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బోగోలులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు రాజధానుల ప్రతిపాదన రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అభివృద్ధికి నోచుకోని ప్రాంతాన్ని గత ప్రభుత్వం రాజధానికి ప్రతిపాదించడం వాళ్ల రాష్ట్ర ప్రజలపై భారం పడుతుందన్నారు. బి.సి.లకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆర్థికంగా, రాజకీయంగా ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు. 7వ తేదీ విజయవాడలో జరగనున్న బి.సి. సదస్సుకు బి.సి నాయకులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఆయనతోపాటు మద్దిబోయిన వీరరఘు, నాయకులు, తదితరులున్నారు.



పిజి సెంటర్‌లో క్రీడలు ప్రారంభం

ప్రజాశక్తి-కావలి

విక్రమ సింహపురి యూనివర్సిటీ ఇంటర్ కాలేజియేట్ టోర్నమెంట్ వాలీబాల్ అండ్ బాల్ బ్యాడ్మింటన్ గేమ్స్ కావలి పి.జి. సెంటర్‌లో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎం సుందరవల్లి విచ్చేసి క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సిహెచ్ శ్రీనివాసరావు, పి.డి., టోర్నమెంట్ అబ్జర్వర్ డాక్టర్ పి.ప్రసాద్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ మణికంఠ పాల్గొన్నారు. ఈ క్రీడాంశాలలో వాలీబాల్ విన్నర్స్‌గా కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల జట్టు విజయం సాధించారు. రన్నర్స్‌గా కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల నెల్లూరు జట్టు సాధించారు. అలాగే బాల్ బ్యాడ్మింటన్‌లో విక్రమ సింహపురి యూనివర్సిటీ కావలి పి.జి.సెంటర్ జట్టువిజయం సాధించారు. రన్నర్స్‌గా కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల జట్టు సాధించింది.

పలుచోట్ల 'ఇదేమి ఖర్మ రాష్ట్రానికి'



కరపత్రాలు అందజేస్తున్న మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని

ప్రజాశక్తి-సీతారామపురం

రాజధాని లేని రాష్ట్రంగా దేశంలో ఆంధ్రప్రదేశ్‌ను వైసిపి ప్రభుత్వం నిలిపిందని, ఎపిని చూసి ప్రపంచమంతా నవ్వుతున్నారని మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని రామారావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని పడమటిరొంపిదొడ్ల గ్రామంలో 'ఇదేమి ఖర్మ రాష్ట్రానికి' కార్యక్రమాన్ని మాజీ ఎంఎల్‌ఎ కంభం విజయరామిరెడ్డితో కలిసి నిర్వహించారు. ఇంటింటికి వైసిపి ప్రభుత్వం చేస్తున్న మోసాలను గురించి వివరిస్తూ కరపత్రాలను పంచారు. అనంతరం ప్రజల నుండి వస్తున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ప్రజలకు గొప్ప సేవలు చేశారని ప్రస్తుతం జగన్‌కు ఓటువేసి తప్పు చేశామని ప్రజలు బాధపడుతున్నారన్నారు. అమ్మఒడి ఇచ్చి అయ్య బుడ్డి ద్వారా డబ్బును వైసిపి ప్రభుత్వం దోచుకుంటుందని దుయ్యబట్టారు. టిడిపి మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు, మాజీ జెడ్‌పిటిసి కలివెల జ్యోతి, బిట్-2 ఎంపిటిసి తమ్మిశెట్టి వెంకటసుబ్బమ్మ, సీతారామపురం సర్పంచ్ కొడవటి కంటి భాగ్యమ్మ, తెలుగు యువత నియోజకవర్గ కార్యదర్శి రఘురామయ్య, మండల టిఎన్‌ఎస్‌ఎఫ్ అధ్యక్షుడు ఆలూరు శ్రీనివాసులు, మండల నాయకులు చింతల శ్రీనివాసులు, కల్లూరు వెంకటేశ్వర్లు, జాషువా, తురక వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-కొడవలూరు : బుచ్చిరెడ్డి పాళెం మండలం, జొన్నవాడ పంచాయతీలో జరిగిన ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి పాల్గొన్నారు. ప్రజల పడుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రచ్చబడ్డ సమావేశంలో ప్రజా సమస్యలపై మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎంఇ శేషయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి

ప్రజాశక్తి-అల్లూరు

బాలికలకు చిన్న వయస్సులోనే పెళ్లి కావడం వల్ల అనేక రుగ్మతలతో తల్లడిల్లుతున్నారని బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. శనివారం ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం భవిత వికలాంగుల పాఠశాలలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేనరిక వివాహాలు, బాల్య వివాహాలను పూర్తిస్థాయిలో నిర్మూలించాలని పిలుపునిచ్చారు. తద్వారా దివ్యాంగులుగా పుట్టే అవకాశం ఉందని ఈ విషయాన్ని గ్రహించలేక అనేక పొరపాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. అంగవైకల్యంతో పుట్టిన పిల్లలను హేళన చేయవద్దని హితవు పలికారు. వారి స్థితిగతులను అర్థం చేసుకొని తగు జాగ్రత్తలు పాటిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలియజేశారు. కెవిఎస్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులు, తల్లిదండ్రులకు ఉచిత భోజనాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బోర్డు స్కూలు, సుబ్బయ్య బడి హెడ్మాస్టర్లు వరలక్ష్మి, చెంచయ్య, సహిత ఉపాధ్యాయులు సునీత, కేర్ టేకర్ శైలజ, తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి-సీతారామపురం : ఆడబిడ్డలను రక్షించుకోవాలని సంఘవిద్రోహ శక్తులను అరికట్టాలని డిఆర్‌డిఎ వెలుగు ఎపిఎం బిడబ్ల్యు సుధాకర్‌రావు పేర్కొన్నారు. శనివారం స్థానిక కార్యాలయం నుండి బస్టాండ్ కూడలి వరకు జెండర్ కార్యక్రమాన్ని ర్యాలీగా నిర్వహించి నినాదాలు చేశారు. అనంతరం లింగ వివక్షత, ఆడబిడ్డల రక్షణార్థం కోసం పేద సంఘాల మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సిసిలు హబీబా, మరియమ్మ, బాల గురవారెడ్డి, చెన్నకేశవులు పొదుపు సభ్యులు పాల్గొన్నారు.



బిసి మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 7వ తేదీన విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వేదికగా జరిగే జయహో బిసి మహాసభను విజయవంతం చేయాలని వైసిపి నాయకులు పిలుపునిచ్చారు. ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు పట్టణ వైసిపి ఆధ్వర్యంలో శనివారం ఆత్మకూరులోని క్యాంపు కార్యాలయంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ జయహో బిసి మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో బిసిలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాలే వెన్నెముక అనే నినాదంతో నిర్వహించే ఈ జయహో బిసి మహాసభ కార్యక్రమానికి అందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. పట్టణ వైసిపి కన్వీనర్ అల్లారెడ్డి ఆనందరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్, ఎస్‌సిసెల్ అధ్యక్షులు కొండా వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ మహబూబ్‌బాషా, నాయకులు నోటి వినయ్ కుమార్‌రెడ్డి, ఉల్సా పెంచలయ్య, సురేష్‌యాదవ్, సయ్యద్ జమీర్ బాషా, చైతన్య, వాసు, నందవరం ప్రతాప్, వెంకటేశ్వర్లు, చిల్లూరు వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

పలుచోట్ల వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి-సీతారామపురం : ప్రపంచ వికలాంగుల దినోత్సవ సందర్భంగా శనివారం స్థానిక ఎంఆర్‌సిలో ఎంఇఒ మస్తాన్ వలీ, తహశీల్దార్ షాజియా బేగంల చేతుల మీదుగా దివ్యాంగ పిల్లలకు ట్రై సైకిళ్ళు, వీల్ చైర్లు, హీరింగ్ కిడ్స్‌లను అందించారు. సీతారామపురం భవిత కేంద్రంలో ఉన్న పిల్లలకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సీతారామపురం, అయ్యవారిపల్లి హెచ్‌ఎంలు పి.సుధాకర్, ప్రభాకర్, యుటిఫ్ మండల అధ్యక్షులు గొడ్లవేటి వెంకటేశ్వర్లు, ఐఇఆర్‌టి విజయ్, పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని తిమ్మారెడ్డిపల్లె ప్రభుత్వ పాఠశాలలో శనివారం ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా క్లస్టర్ ఇన్‌ఛార్జి జివి సుబ్బయ్య హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో మనోహర్, ముబారక్, జూనియర్ అసిస్టెంట్ కిషోర్, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపిడిఒ నాగమణి పాల్గొని వికలాంగులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఈ సందర్భంగా వికలాగులకు వీల్ చైర్లు, ఒక ట్రై సైకిల్ పంపిణీ చేశారు. వికలాంగులకు మండలంలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పద్మ, సరస్వతి వారి తండ్రి రిటైర్డ్ ఆర్మీ మేజర్ జ్యోతి యానాదయ్య జ్ఞాపకార్థం బహుమతులు, విందు భోజనం ఏర్పాటు చేశారు. మర్రిపాడు ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శివజ్యోతి, ఎంఆర్‌జి రాజేంద్రకుమార్, జెవివి జిల్లా కార్యదర్శి పోలయ్య, ఐఇఆర్‌టి ఉపాధ్యాయురాలు అనిత, సిఆర్‌పి కస్తూరయ్య, మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది కె.శ్రీనివాసులు, జి.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : అంగవైకల్యం కలిగిన వికలాంగులను ప్రతి ఒక్కరూ ఆదరించి అక్కున చేర్చుకోవాలని, వారిని ప్రేమానురాగాలతో చూడాలని ప్రపంచ మానవ హక్కుల సంఘం ఏపీ స్టేట్ వర్కింగ్ చైర్మన్ నాగిరెడ్డి వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం ఆత్మకూరు భవిత కార్యాలయం వద్ద వికలాంగుల ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. భవిత సెంటర్ ఉపాధ్యాయురాలు మమత, ఫిజియోథెరపిస్ట్ రఫీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఇఒ నజీర్, మానవ హక్కుల సంఘం రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ నాగిరెడ్డి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. భవిత సెంటర్ ఉపాధ్యాయురాలు మమత, పిడి రఫీ, ఉపాధ్యాయులు సుబ్బారెడ్డి, తదితరులున్నారు.

ఆత్మకూరుఅర్బన్ : రాజకీయ సామాజిక ఆర్థిక సాంస్కృతిక పరంగా వికలాంగులు ఎదుగుదలను ప్రోత్సహించాలని ఆత్మకూరు సీనియర్ సివిల్ జడ్జి బీ. రాజేష్ పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు పట్టణంలోని మేధా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రపంచ దివ్యంగుల దినోత్సవం సందర్భంగా విచ్చేసి మాట్లాడారు. పాఠశాల కరెస్పాండెంట్ టి సి సుబ్బయ్య, లోక్ అదాలత్ మెంబర్లు వెంకటేశ్వర్లు, సిరాజుద్దీన్, సిద్ధం పెంచల నరసయ్య న్యాయవాది ఎల్వి రమణయ్య తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు శనివారం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవనంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు జాషువా మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు బెజవాడ బాల గురవయ్య మాదిగ, గొల్లపల్లి రమేష్ మాదిగ, గడ్డం రాజా మాదిగ, బకీరు కిరణ్ కుమార్ మాదిగ, పోరాట నాయకులు పురుషోత్తం వెంకటేశ్వర్లు కోర్టు గుమస్తా, గొల్లపల్లి వెంకటేష్, ఎ.నరసింహులు, మైనార్టీ షేక్.బాబు, సుబ్బరాయుడు, చెంచయ్య, బోయేజు, దుర్గంపల్లి రమణయ్య పాల్గొన్నారు.


ప్రజాశక్తి-బిట్రగుంట : ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా బోగోలు మండలం కోవూరుపల్లి అంబేద్కర్ కాలనీలోని భవిత కేంద్రంలో దివ్యంగా పిల్లలకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎంఇఒ జయంతి బాబు పాల్గొని మాట్లాడారు. ఐ.ఇ.ఆర్.టి.లు కళ్యాణి, కాత్యాయిణి, రవిచంద్ర, రఘురామయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా శనివారం కావలి పట్టణ షాదీ మంజిల్‌లో రాష్ట్ర టిడిపి వికలాంగుల సంఘం ఉపాధ్యక్షులు మండవ వెంకట్రావు ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ మస్తాన్, నియోజకవర్గ అధ్యక్షులు పఠాన్ అనిఫ్, నియోజకవర్గ వికలాంగుల విభాగం అధ్యక్షులు మాధవరావు, పట్టణ ఎస్‌సిసెల్ అధ్యక్షులు అక్కిలిగుంట సూర్యప్రకాష్, నన్నేసాహెబ్ వేణు, జనసేన పార్టీ నాయకులు రిషికేష్, దాతలు, దివ్యాంగుల హక్కుల వేదిక నాయకులు షేక్.మహబూబ్ బాషా, కోడూరు సోమయ్య, సోషల్ వర్కర్ నటరాజ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పరిధిలోని భవిత కేంద్రంలో అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపిడిఒ నరసింహారావు పాల్గొన్నారు. ఎంపీపీ మన్నేపల్లి శ్రీనివాసులు, ఎంఇఒ దిలీప్ కుమార్, జిల్లా రిసోర్స్ గ్రూప్‌సభ్యులు జి.సుధీర్ కుమార్, కౌన్సిలర్ రాచూరి సత్యం, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు తెలనాకుల వెంకటేశ్వర్లు, సభ్యులు దర్శిబాల నరసింహారావు పాల్గొన్నారు.

అలివి వలలను నిషేధించాలి

ప్రజాశక్తి-అనంతసాగరం



సోమశిల జలాశయం లోతట్టు ప్రాంతంలో నిషేధిత అలివి వలలతో అక్రమ చేపల వేటను నిషేధించాలని స్థానికులు కోరుతున్నారు. రాత్రి సమయంలో జాలర్లు అలివి వలలను రహస్యంగా జలాశయంలోకి తరలించి చిన్న చేప పిల్లలను కూడా తోడేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలివి వల వేటను నిరోధించేందుకు అధికారులు కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు కానీ ఇప్పటికీ కమిటీలు నియమించలేదని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. గతంలో చేపల వేట ముసుగులో ఎర్ర చందనం అక్రమ రవాణా జరిగిందని పోలీసులు నిఘా పెంచాలని కోరారు.

క్రీడామైదానాల ప్రయివేటీకరణ దుర్మార్గం

ప్రజాశక్తి-నెల్లూరు : కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రభుత్వ రంగ సంస్థలను ఒక వరుస క్రమంలో ప్రయివేటీకరణ పేరుతో కార్పొరేట్ శక్తులకు అప్పగించే ప్రయత్నం వేగంగా చేసుకుంటూ పోతున్నా యి. ఈ క్రమంలో క్రీడా నైపుణ్యం పెంపొందించు కొనేందుకు దోహదపడే క్రీడా మైదానాలను సైతం ఒక పథకం ప్రకారం ప్రయివేట్ వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని క్రీడాకారులందరూ వ్యతిరేకిస్తున్నారు. అందులో భాగంగా నగరంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేయడం, ధర్నాలు చేయడంతో పాటు, క్రీడాకారుల నుంచి సంతకాల సేకరణ ప్రారంభించింది. వైసిపి ప్రభుత్వం ఎంఎల్‌సి ఎన్నికల్లో తమ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకోసం పలు అవినీతి అక్రమాలకు పాల్పడుతుంది. అందులో భాగంగా ఎన్నికల కమిషన్ నియమనిబంధనలు భేఖాతర్ చేస్తూ అనర్హులను సైతం ఓటర్లుగా వందల సంఖ్యలో చేర్పించింది. ఓటరు జాబితాలో పురుషుల పేర్లు, మహిళల ఫోటోలతో నమూన విడుదల చేశారు. ఎన్నికల కమిషన్‌కు సైతం ఫిర్యాదు చేసేందుకు ఉపాధ్యాయ సంఘాలు రంగం సిద్ధం చేసుకుంటు న్నాయి. నగర టిడిపి ఇన్‌ఛార్జి కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డిపై కారు దాడి జరగటం కలకలం రేగింది. ఈ ప్రమాదంలో ఆయన ఎడమ కాలు నుజ్జునుజ్జు కావడంతో కుటుంబ సభ్యులు వైద్యచికిత్సల నిమిత్తం అపోలో వైద్యశాలలో చేర్పించారు. గత నెలలో ఒవెల్ 14 పాఠశాలలో నాల్గోవ తరగతి చదువుతున్న బాలికపై ఆ పాఠశాలకు చెందిన పిఆర్‌ఒ లైంగిక వేదింపులకు గురిచేసిన ఘటన మరువకముందే మాగుంట లే అవుట్ ప్రాంతంలోని నక్షత్ర పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బాలికపై పాఠశాల కరస్పాండెంట్, వ్యాను డ్రైవర్ మానసికంగా వేదింపులను తాళలేక నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యాయత్నా నికి పాల్పడింది. ఈ సమాచారం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు పాఠశాల వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. ఈ వరుస ఘటనల నేపథ్యంలో జిల్లా అధికారులు వీటన్నింటిపై విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలంటూ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నిరసన కార్యక్రమానికి పిలుపు నిచ్చింది. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, రూరల్ ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి విచారణ వేగవంతం చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

వీక్షణం